క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



వింజమూరు(ఉదయగిరి): సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బీఐ వింజమూరు శాఖ చీఫ్ మేనేజర్ రామకృష్ణ తెలిపారు. సోమవారం బ్యాంకులో సైబర్‌నేరాలపై ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్న డిజిటల్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీమొబైల్ నంబర్‌కు ఓటీపీ వచ్చింది చెప్పమని అడిగితే చెప్పొద్దన్నారు. బ్యాంకు పేరుతో వచ్చే కాల్స్‌ను వీలైనంత వరకు పక్కనపెట్టాలని, అవసరమైతే బ్యాంకును సంప్రదించాలని సూచించారు.

నేడు విజయసంకల్పయాత్ర

కలిగిరి: మండలంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం విజయసంకల్పయాత్ర నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కాటంరవీంద్రారెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు గంగిరెడ్డిపాళెం, 10 గంటలకు కావలిముస్తాపురం, సాయంత్రం 4 గంటలకు క్రాకుటూరు, 6 గంటలకు అనంతపురం పంచాయతీల్లో యాత్ర సాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారితో విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: మండలంలోని బట్రకాగొల్లుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రాయి మస్తానయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి అల్లూరులోని తన నివాసంలో నెల్లూరు లోక్‌సభ ఎన్నికల వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న సంక్షేమ పాలనకు ఆకర్షితులమై తాము వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు. కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకునేందు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

టీడీపీ యువత చేరిక

సీతారామపురం: మండలంలోని పబ్బులేటిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పబ్బులేటిపల్లి మాజీ సర్పంచ్ మద్దినేని శ్రీనివాసులు, గుండుపల్లి సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి, పోకూరి ఆదినారాయణ, పోరుమామిళ్ల చినకాశయ్య, చిన్నయ్య, హుస్సేనయ్య, తదితరులు పాల్గొన్నారు.

రత్నంకు నివాళి



కావలి: పట్టణంలోని 32వ వార్డుకు చెందిన మాజీ వలంటీర్ వల్లపు మాధవి భర్త వల్లపు రత్నం గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయుడు బాలసాకేత్‌రెడ్డి, కోడలు మహిమరెడ్డి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట స్థానిక నాయకులు అన్నపూర్ణ శ్రీనివాస్, పల్లపు కొండలు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

టీడీపీ చౌకబారు రాజకీయాలు



పార్టీలో చేరిన మాజీ వలంటీర్లతో రామిరెడ్డి

కావలి: టీడీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఓటమి భయంతో చౌకబారు రాజకీయాలకు తెరలేపారు. పట్టణంలోని 9వ వార్డుకు చెందిన మాజీ వలంటీర్లు ఉదయభాను, సమీరా, అనిత, లహరి, సుజాత, స్రవంతికి బలవంతంగా టీడీపీ కండువాలను కప్పి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులో పర్యటించిన కావ్య వద్దకు స్థానిక టీడీపీ నాయకుడు బిట్రగుంట శివప్రసాద్ తమను పని ఉందని తీసుకెళ్లి బలవంతంగా కండువాలను కప్పారని మాజీ వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు 9వ వార్డు ఇన్‌చార్జి వాసుపల్లి ప్రభాకర్‌రెడ్డి, జనిగర్ల మహేంద్రయాదవ్, కలగయ్య శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ విజయానికి తాము కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

కావ్య మాయలో పడితే కావలి అధోగతే

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: ప్రశాంతంగా ఉండే కావలిలో రౌడీమూకల ద్వారా అలజడులు సృష్టించి అందర్ని భయపెట్టి డాన్‌గా ఎదిగి దోచుకోవాలని టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కంకణం కట్టుకున్నాడని, అతని మాయలో పడి అభివృద్ధి చెందుతున్న కావలిని అధోగతి పాల్జేయవద్దని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన కావలిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కావ్య ఓటమి భయంతో తన కుటుంబ సభ్యులపైన నీచమైన రాతలను రాయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. బెంగళూరులో వ్యాపారాల ద్వారా వేల కోట్ల సంపాదించుకునే అవకాశం ఉన్నా తాను పుట్టి పెరిగిన కావలి ప్రజలకు మేలు చేసి వారి హృదయాల్లో స్థానం సంపాదించుకోవాలనే లక్ష్యంతో వాటిని వదులుకుని ఇక్కడే ఉంటున్నానని తెలిపారు. కావలి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నానని తెలిపారు. కావ్య జీవితమంతా మోసాలు, అక్రమాలతోనే సాగిందన్నారు. జలదంకి మండలం చోడవరానికి చెందిన శ్రీనివాసులురెడ్డితో కలిసి వ్యాపారం సాగిస్తూ ఆయన చనిపోగా అతని కుటుంబసభ్యులకు తెలియకుండా వ్యాపారానికి సంబంధించిన ఉమ్మడి ఆస్తి 78 ఎకరాలను స్వాహాచేశాడని, దానిని ఆనుకుని ఉన్న మరో 12 ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేశాడని ఆరోపించారు. ఆర్యవైశ్య నాయకుడు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘాల నాయకుడు అన్నపూర్ణ శ్రీనుకు రూ.10 కోట్ల టోకరా వేయడంతో అతను టీడీపీని వదిలి వైఎస్సార్‌సీపీలో చేరాడని తెలిపారు. ముసునూరులోని జగనన్న కాలనీ పక్కనే ఉన్న 50 ఎకరాలను కావ్య ఎకరా రూ.1.30 కోట్ల చొప్పున వెచ్చించి కొనుగోలు చేశాడని తెలిపారు. జగనన్న లేఅవుట్‌కు సేకరించిన భూములు ఎకరా రూ.13 లక్షలు ఉంటే తాను రూ.50 లక్షలకు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించినట్లు టీడీపీ నాయకులు తనపై చేస్తున్న ఆరోపణలు ఎంత అబద్ధమో ప్రజలు ఆలోచించాలన్నారు. ముసునూరులో కొనుగోలు చేసిన భూమిని ఆనుకుని ఉన్న పేదల నివేశన స్థలాలను కావ్య కబ్జా చేసి ప్రహరీ నిర్మిస్తే వారు ధైర్యంగా కూల్చేశారని గుర్తుచేశారు. ఈ భూమి మధ్యలోనే ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మించాడని తెలిపారు. దీంతో ఇందిరమ్మ కాలనీలో నివసించే పేదలు రాకపోకలు సాగించడానికి దారి లేక అవస్థ పడుతున్నారన్నారు. జలదంకి మండలం అన్నవరంలో 9 ఎకరాల ప్రభుత్వ భూమిని తన భార్య పేరుతో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆ తరువాత తన పేరుపైకి మార్చుకున్న ఘనుడు కావ్య అని, అలాంటి వ్యక్తి ప్రైవేట్ వ్యక్తుల భూములను ఏమైనా చేయగలడని విమర్శించారు. బ్యాంకులను మోసం చేయడంలోనూ కావ్య సిద్ధహస్తుడని తెలిపారు. పట్టణంలోని మందాటి చెరువు వద్ద 909–1బీ సర్వే నంబర్‌లోని లే అవుట్‌లో ఉన్న 115,116 నంబర్ ప్లాట్లలో తన భార్య పేరుపై రుణం తీసుకుని ఇంటి నిర్మాణం చేపట్టి, అదే ఇంటికి తన పేరుతో కొత్త డాక్యుమెంట్లు సృష్టించి మరో బ్యాంకులో రుణం తీసుకుని మోసం చేశాడని వివరించారు. కావలిలో రైల్వేట్రాక్ పక్కన లేఅవుట్ వేసి జనాలకు అమ్మేసి, వాటిలో మళ్లీ కొన్నింటికి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి అక్రమ ధనార్జనకు పాల్పడ్డాడని ఆరోపించారు. సూళ్లూరుపేట వద్ద నిబంధనలకు విరుద్ధంగా 15 ఎకరాల్లో లేఅవుట్ వేసి విక్రయించి మోసం చేశాడని వివరించారు. చెంగాళమ్మ గుడికి చెందిన కోట్లాది రూపాయల విలువ చేసే 61 సెంట్ల భూమిని ఆక్రమించి అక్రమార్జనకు పాల్పడ్డాడని ఆరోపించారు. రామాయపట్నంపోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలు చివర దశకు చేరుకున్నాయని తెలిపారు. అవి ప్రారంభోత్సవం జరుపుకొంటే కావలి రూపురేఖలు మారిపోతాయన్నారు. దామవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం, ఇండస్ట్రియల్ కారిడార్‌తో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రూ.30 కోట్లతో కావలి పెద్ద చెరువు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సంగం బ్యారేజ్ వద్ద కావలి కాలువకు రూ.25 కోట్లతో ప్రత్యేక బైపాస్ కెనాల్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. వీటితో కావలి నియోజకవర్గం సంపూర్ణంగా డెల్టాగా మారుతుందని వివరించారు. పట్టణంలో రూ.55 కోట్లతో చేపడుతున్న ట్రంకురోడ్డు విస్తరణ పనులతో ముసునూరు, మద్దురూరుపాడు ప్రాంతాల్లో రైతుల భూములు, స్థలాలు ధరలు భారీగా పెరగడంతో పాటు ట్రాఫిక్‌కు మరో 30 ఏళ్ల పాటు అవరోధం ఉండదన్నారు. పట్టణంలోని ఉదయగిరి రోడ్డు నుంచి బుడంగుంట వరకు నాలుగులేన్లుగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతామన్నారు. తుమ్మలపెంట రోడ్డు, పెద్దపవని రోడ్డులో ఫ్లయిఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు టీడీపీ కుట్రల వల్ల ఆగిపోయాయని, దానికి సంబంధించిన సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించి మరో నెల రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుంచి రామాయపట్నం పోర్టును అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు. కావలి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కావలిని కనకపట్నంగా చేసి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

- మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆ పార్టీ నెల్లూరు లోక్‌సభ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. స్థానిక అరుంధతీయవాడ, రామాపురం కాలనీలో సోమవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. సంక్షేమ పథకాలను గడప గడపకు అందించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చంద్రబాబు హామీలు, మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. 2014లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించారన్నారు. టీడీపీ హయాంలో ఏ పథకం పొందాలన్నా జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారులకు మధ్యన జరుగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు మంచి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు నీలం సాయికుమార్, బాలకృష్ణం రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డిని ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న సంహితరెడ్డి, అభిలేష్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న బాలసాకేత్‌రెడ్డి

కావలి: వైఎస్సార్‌సీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యులు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలో 2వ వార్డులో రామిరెడ్డి తనయుడు బాలసాకేత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. అలాగే పట్టణంలోని పలు వార్డుల్లో కుమార్తె సంహితరెడ్డి, అల్లుడు అభిలేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. త్వరలో జరిగే ఎన్నికల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాజగోపాల్‌రెడ్డిని ఆదరించండి



అన్నవరంలో ప్రచారం చేస్తున్న శ్రీయారెడ్డి



సాయిపేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్న శేఖర్‌రెడ్డి



వింజమూరు: ఓట్లు అభ్యర్థిస్తున్న మేకపాటి శ్రీదేవి



వింజమూరులో ప్రచారం చేస్తున్న అభినవ్‌రెడ్డి

జలదంకి: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోడలు శ్రీయారెడ్డి కోరారు. సోమవారం ఆమె తన మామకు మద్దతుగా మండలంలోని అన్నవరం, గట్టుపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు గుమ్మడి రమేష్, దామెర్ల దేవదాస్, ఆలూరు నరసారెడ్డి, కాకాణి మహదేవ, గద్దె శ్రీహరి, వట్టికాల మాల్యాద్రి, కాకాణి జనార్దన్, కాకాణి మస్తానయ్య, షేక్ అబ్దుల్‌అజీజ్, దగ్గోలు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సాయిపేటలో వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీ

కొండాపురం: మండలంలోని సాయిపేటలో వైఎస్సార్‌సీపీ యువత నాయకులు ఉన్నం నవీన్, సోమినేని రాజా, కోనేటి అంకబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మేనల్లుడు గూడెపురెడ్డి శేఖర్‌రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిపేట పంచాయతీ యువత వంద బైక్‌లతో ర్యాలీ చేపట్టడం సంతోషకరమన్నారు. ఇదే ఉత్సాహంతో యువత పనిచేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జబర్దస్తు ఫేమ్ రింగ్ రియాజ్, ఉన్నం వెంకటేశ్వర్లు, ఉన్నం రోశయ్య, పూండ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటికి మద్దతుగా...

వింజమూరు(ఉదయగిరి): వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా సతీమణి మేకపాటి శ్రీదేవి, కుమారుడు అభినవ్‌రెడ్డి సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వింజమూరులోని శివాలయం సెంటర్ నుంచి బంగ్లాసెంటర్ వరకు పర్యటించి వ్యాపారులకు కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని 'ఫ్యాన్ 'గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి సస్పెన్షన్



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అంకబాబుతో పాటు మరో నాయకుడు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ ఇన్‌చార్జి బాధ్యతలను మాల్యాద్రికి అప్పగించామని చెప్పారు. కాగా కొత్తపల్లికి చెందిన టీడీపీ నాయకులు కొప్పల శ్రీనివాసులు, పాలకీర్తి రమణయ్య ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

కొండాపురం: మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ బొడ్డు అనూరాధ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి చర్చలు, తీర్మానాలు నిర్వహించకుండా నామమాత్రంగా నిర్వహించినట్లు ఎంపీడీఓ సుజాత తెలిపారు. మండలాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు భరోసా



సీతారామపురంలో ప్రచారం చేపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీతారామపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదల జీవితాలకు భరోసా లభించిందని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పబ్బులేటిపల్లి, సీతారామపురం, బసినేనిపల్లి, ఏసీనగర్, రంగనాయుడుపల్లి గ్రామాల్లో సోమవారం వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ పద్మావతి, మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, గుండుపల్లి, చిన్నాగంపల్లి సర్పంచ్‌లు చప్పిడి తిరుపతిరెడ్డి, మునగల రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గాజులపల్లి రామ్మోహన్‌రెడ్డి, మద్దినేని శ్రీనివాసులు, కారంశెట్టి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఫరూక్‌అలీ మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న రాజమోహన్‌రెడ్డి

ఉదయగిరి: తమ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్సనల్ పీఏ గాజుల ఫరూక్‌అలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. ఉదయగిరిలోని నివాసంలో ఉంచిన ఫరూక్ అలీ పార్థివదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.మృతుడితో మేకపాటి కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఫరూక్‌అలీ మృతి తమ కుటుంబానికి తీరని లోటని సంతాపం తెలిపారు. అలాగే ఫరూక్‌అలీ భౌతికకాయాన్ని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఉదయగిరిలో విషాద ఛాయలు

ఉదయగిరిలో గాజుల కుటుంబం రాజకీయంగా కీలకంగా ఉంది. ఆ కుటుంబంలో సౌమ్యుడిగా పేరుపొందిన గాజుల ఫరూఖ్‌అలీ మృతి కుటుంబ సభ్యులతో పాటు పట్టణవాసులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యతలు నిర్వహిస్తూ పలు ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. ఊహించని విధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు, ఉపాధ్యాయులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌కు పోటెత్తిన ఉద్యోగులు



ఉద్యోగుల ధ్రువీకరణపత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్



ఉద్యోగులతో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండోరోజు సోమవారం ఉద్యోగులు పోటెత్తారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉదయం నుంచే బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఓ పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్లు అయిపోవడంతో వాటిని తిరిగి తెప్పించేందుకు కొంత సమయం పట్టింది. అంతవరకు ఆ బూత్‌లోని ఓటర్లు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు కూర్చునేందుకు తగిన వసతులు కల్పించలేదు.చలువ పందిళ్లు కూడా పెద్దసంఖ్యలో వేయలేదు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఓటేసేందుకు వచ్చిన ఉద్యోగులు ఉక్కపోత, ఎండవేడితో ఇబ్బందులు పడ్డారు.

పోస్టల్ బ్యాలెట్ సరళిని పరిశీలించిన కలెక్టర్

స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ ఎం హరినారాయణన్ సోమవారం సందర్శించారు. పోలింగ్ సరళిని పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ కోసం వచ్చిన ఉద్యోగుల ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఈ నెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల కండీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. అక్కడే ఉన్న స్ట్రాంగ్‌రూమును పరిశీలించారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన మేకపాటి

స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవా రం పరిశీలించారు. సెంటర్‌లోని ఆరు బూత్‌ల ను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలన చేశారు. అనంతరం కేంద్రం బయట పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వచ్చిన ఉద్యోగులతో ముచ్చటించారు. ఆయన వెంట తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డి ఉన్నారు.

కావ్య.. ఇదేం సంస్కృతి?

- తుమ్మలపెంటలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం
- ఊరూర రికార్డింగ్ డ్యాన్స్‌లు, డీజేలు పెట్టిస్తామనడంపై జనాగ్రహం

కావలి: టీడీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా తుమ్మలపెంటలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపుతున్నాయి. తనను గెలిపిస్తే ఊరూర డీజేలు, రికార్డింగ్ డ్యాన్స్‌లు పెట్టిస్తానంటూ హామీ ఇవ్వడంపై జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావ్య.. ఇదేం సంస్కృతి అంటూ మత్స్యకారులతో పాటు మహిళలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్న కావ్య కొత్తగా డీజేలు, రికార్డ్‌డ్యాన్స్‌ల పేరుతో యువతను చెడగొట్టేందుకు యత్నిస్తున్నాడని అన్ని వర్గాల ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కావ్యపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండగా రికార్డింగ్ డ్యాన్స్‌లు పెట్టిస్తామన్న వ్యాఖ్యలతో సొంత పార్టీ కార్యకర్తలు కూడా జనాలకు ముఖం చూపించలేకపోతున్నారు. జలదంకి మండలం అన్నవరంలో కంకర క్వారీలు కొల్లగొట్టడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అమాయకులను మోసం చేయడం..బ్యాంకులను ముంచడం, వ్యాపార భాగస్వాముల భూములు కొట్టేయడం, రౌడీమూకలతో రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తుండడంపై కావలి ప్రజలు ఛీకొడుతున్నారు. ఈ క్రమంలో ఫ్రస్టేషన్‌కు గురైన కావ్య ప్రచారంలో వెర్రి హామీలు ఇస్తున్నాడు. ఏకంగా రికార్డింగ్ డ్యాన్స్‌లు పెట్టిస్తాను అని బహిరంగంగా ప్రకటించే స్థాయికి దిగజారిపోయాడు. దీంతో జనాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టీడీపీకి చెందిన మహిళలు కూడా కావ్య వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.

మత్స్యకారులపై చిన్నచూపు

కావ్య మొదటి నుంచి మత్స్యకారులపై చులకన భావంతో ఉన్నాడు. ఎస్సీ, ఎస్టీల నీడ కూడా గిట్టని ఆయన మత్స్యకారులను చిన్నచూపు చూస్తూ మత్స్యకార గ్రామమైన తుమ్మలపెంటలో రెచ్చిపోయాడు. ఛీప్ లిక్కర్ ఇచ్చి రికార్డింగ్ డ్యాన్స్‌లు పెట్టిస్తే వాళ్లు ఓట్లేస్తారనే చులకనభావంతో బహిరంగంగానే వివాదాస్పద వాఖ్యలు చేశాడు. మత్స్యకారుల అండదండలతో కోట్లు వెనకేసుకున్న బీద రవిచంద్ర కూడా ఈ వ్యాఖ్యలను ఖండించకుండా ప్రచార రథంపై మౌనంగా ఉండడం వారిని కలిచివేసింది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మత్స్యకారుల భవితవ్యం కోసం హార్బర్లు, పోర్టులు, పరిశ్రమలతో సాగర తీరాన్ని సుసంపన్నంగా మారుస్తుంటే టీడీపీ అభ్యర్థి మాత్రం రికార్డింగ్ డ్యాన్స్‌లతో యువతను చెడగొట్టేలా వాఖ్యలు చేయడం దారుణమని మత్స్యకార కాపులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దుమ్మెత్తిపోస్తున్న నెటిజన్లు

కావ్య చేసిన రికార్డింగ్ డ్యాన్స్ వాఖ్యలపై నెటిజన్లు మీమ్స్, పోస్టులతో దుమ్మెత్తిపోస్తున్నారు. కిష్టన్న రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్ పేరుతో వ్యంగంగా పోస్టులు క్రియేట్ చేస్తూ సరదా తీర్చేస్తున్నారు. నెటిజన్లకు సమాధానం చెప్పలేక ఐటీడీపీ కూడా మౌనంగా చూసీ చూడనట్లుగా వదిలేస్తుండటం గమనార్హం.

బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట



రాజకీయ నాయకులు ఉన్నత లక్ష్యాలు, సమాజంపై అత్యున్నత బాధ్యతలు కలిగిన వారై ఉండాలి. ఓట్లు వేస్తే రికార్డింగ్ డ్యాన్స్‌లు వేయిస్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బరితెగించి మాట్లాడడం వారికి సమాజంపై ఉన్న బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. సమాజ హితం కోరే వారు రాజకీయాల్లోకి రావడం లేదనే దానికి ఇలాంటి వారే నిదర్శనం. ఇలాంటి వ్యక్తులు నాయకులుగా చలామణి కావడం దురదృష్టకరం. –ఝాన్సీరాణి, కావలి

ఓట్ల కోసం దిగజారడం తగదు



ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేయడం తగదు. అశ్లీల నృత్యాలు సమస్యలకు దారితీస్తున్నాయనే ప్రభుత్వం నిషేధించింది. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టడానికి రికార్డ్ డ్యాన్స్‌లు వేయిస్తామంటూ జుగుప్సాకరమైన ప్రకటలు చేయడం వారికున్న దుర్బుద్ధికి నిదర్శనం. –చేవూరు పద్మ, కావలి

సిగ్గుచేటు



రికార్డింగ్ డ్యాన్స్‌లు అంటేనే అశ్లీల నృత్యాలు. అలాంటి వాటికి అనుమతులు ఇప్పిస్తామని కావ్య కృష్ణారెడ్డి హామీ ఇవ్వడం సిగ్గుచేటు. ఇలాంటి దిగజారుడు మనస్తత్వం కలిగిన వ్యక్తులు నాయకులుగా ఎన్నుకుంటే సమాజం అధోగతి పాలవుతుంది. ఇలాంటి వ్యక్తులను యువకులు ఆదర్శంగా తీసుకుంటే భవిష్యత్తు అంధకారమే. –మేకల సరోజనమ్మ, కావలి

క్లుప్తంగా

సమస్యాత్మక కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు

• సీఐ వేణు



ఆత్మకూరు : నియోజకవర్గ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద బందోబస్తు సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్కిల్ పరిధిలో 27 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలియజేశారు. అక్కడ శాంతిభద్రతలకు ఇబ్బందుల్లేకుండా పోలింగ్ నిర్వహించేలా అదనపు పోలీసులతో పాటు బీఎస్‌ఎఫ్ దళాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు.

రెండో రోజు 984 ఓట్ల పోల్

ఆత్మకూరు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రెండో రోజు సోమవారం 984 పోలైనట్లు ఆర్వో, ఆర్డీఓ కె.మధులత తెలిపారు. దీంతో రెండు రోజులు కలిపి మొత్తం 1,690 ఓట్లు పోలయ్యాయని ఆమె వివరించారు.

బీజేపీ ప్రచారం

ఆత్మకూరురూరల్ : టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రామనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని రామస్వామిపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూరల్ మండలాధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

నెల్లూరు (క్రైమ్): ఎన్నికల్లో అక్రమ మద్యానికి అడుకట్టవేసేందుకు పోలీసు, సెబ్ అధికారులు తనిఖీలు విస్తృతం చేశారు. సోమవారం అల్లూరులో 17, వింజమూరులో 12, వరికుంటపాడులో 12, సెబ్ అధికారులు ఇతర రాష్ట్రాలకు చెందిన 192, మన రాష్ట్రానికి చెందిన 162 మొత్తంగా 395 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసులు నమోదు చేశారు. వరికుంటపాడులో 1100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

చలివేంద్రం ధ్వంసం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొందరు యువకులు ధ్వంసం చేశారు. నగరంలోని 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డి కాలనీలో రమేష్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు రెండు రోజుల క్రితం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం కొందరు యువకులు చలివేంద్రంలో ఉన్న మంచినీటి కుండలను, చలివేంద్రాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై దాడి చేశారు. ఈ మేరకు బాధితుడు నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



డీకేడబ్ల్యూ కళాశాలలో విద్యుత్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం వస్తే సంబంధిత విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి, పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు

• ఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ

నెల్లూరు(బారకాసు): పర్యావరణ పరిరక్షణకై నిర్దేశించిన మోతాదులో ఉన్న ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను వినియోగించాలని, నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత పనులను స్పెషల్ డ్రైవ్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. పనుల పరిశీలనలో భాగంగా స్థానిక 8వ డివిజన్ తడికలబజార్, అరుంధతీయవాడ ప్రాంతాలలో జరుగుతున్న పనులను సోమవారం డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో ప్రతిరోజూ నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై దాడు లు నిర్వహిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మోతాదు కలిగిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్ట వ్యతిరేకమైన చర్యలు అని తెలిపారు. ప్రజలంతా బాధ్యతగా జౌళి, నార, గుడ్డ సంచులను తమ వెంట ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని సూచించారు.

జగనన్న మేనిఫెస్టోతో అన్నివర్గాలకు మేలు



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి హారతులు ఇస్తున్న మహిళలు

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం : జగనన్న మేనిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం, సిద్ధీపురంలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అన్నారెడ్డిపాళెంలో పార్టీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సిద్ధీపురంలో గుండాల బాలచంద్రారెడ్డి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అన్నారెడ్డిపాళెం గ్రామంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షం కురవగా, వరుణుడు కరుణిస్తున్నాడు.. జగనన్న మళ్లీ సీఎం అవుతారని ఎమ్మెల్యే మేకపాటి ఆనందోత్సాహాల నడుమ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు తీవ్ర వర్షాభావం, దుర్భిక్ష పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారని, సోమశిల జలాశయంలో చుక్కనీరు లేకుండా పోయిందని గుర్తుచేశారు. అయితే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక నాలుగు సంవత్సరాల పాటు వర్షాలు పుష్కలంగా కురిశాయని, జలాశయాలు నిండుకుండల్లా మారాయన్నారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను ప్రజలంతా ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. రైతులకు రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు రూ.15 వేలు కోట్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సు తప్పక అవసరమయ్యేదని, అయితే ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు చేసిన పనికి వలంటీర్ సేవలు నిలిచిపోవడంతో పింఛన్ అందుకుంటున్న వృద్ధులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన చెందారు. ఈ ఎండలకు గత నెలలో 31 మంది, ఈ నెలలో ఏడుగురు వృద్ధులు మృతి చెందారని, ఈ పాపం చంద్రబాబుకు తగులుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి ఆనం రామనారాయణరెడ్డి ఏమి చేశాడో చెప్పాలని నిలదీశారు. అన్నారెడ్డిపాళెంలో ఒక్క రోడ్డు కూడా వేయించలేదని, అయితే జగనన్న ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ ముడి మల్లికార్జునరెడ్డి, పార్టీ నేతలు రావుల ప్రసాద్‌గౌడ్, ప్రసాద్‌రెడ్డి, ఫణికుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్‌లు మానికల చందన్‌కుమార్, కరిముల్లా, శంకరయ్య, నరేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటు వేసేందుకు వేచి ఉన్న ఉద్యోగులు

• కలెక్టర్ హరినారాయణన్

ఆత్మకూరు : జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా సాగుతోందని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని ఆయన ఆర్డీఓ, ఆర్వో మధులతతో కలిసి సోమవారం పరిశీలించారు. పలువురు ఓటర్లతో స్వయంగా మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని, మొత్తం 2,351 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈసీ ఆదేశాల మేరకు మరో రెండు రోజులు పోస్టల్ ఓటింగ్ వ్యవధి పెంచినట్లు తెలియజేశారు. అనంతరం ఆంధ్రా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.కోటారెడ్డి, తహసీల్దార్ శివనాగిరెడ్డి, ఆర్‌ఐలు ఉన్నారు.

ముమ్మరంగా ఓటింగ్ ప్రక్రియ

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ గత రెండు రోజులుగా ముమ్మరంగా జరుగుతోంది. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మధులత మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఫారం– 12ను ఇంకా ఇవ్వని వారి కోసం మరో రెండు రోజులు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీఓ

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు జితేంద్రనాగ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ : ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహిమలూరులో గ్రామ నాయకులు, గృహ సారథులు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని, ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి అత్యధిక మెజారిటీ సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ యూత్ చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన యువత

ఆత్మకూరు : ఆత్మకూరుకు చెందిన టీడీపీ యువత సుమారు 25 మంది బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని రాఘవేంద్రరెడ్డి ఇంటి వద్ద ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. టీఎస్‌ఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ ఇక్బాల్ తన మిత్రులతో కలిసి వైఎస్సార్‌సీపీలోకి రావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధికి కృషి



దర్గా ఆవరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

• కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

అనుమసముద్రంపేట : రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించి భవిష్యత్తు తరాల కోసం ఆలోచన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి పాలన కొనసాగేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పనితీరు చాలా బాగుందని, గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ప్రజాశ్రేయస్సు కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఏఎస్‌పేటకు విచ్చేసిన ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ షౌకాత్‌అలీ, జీపు రంతుల్లా, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఖాదర్‌బాషా, జకీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



ఆత్మకూరురూరల్ : కరటంపాడులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



సోమశిల గ్రామంలో ప్రచారం చేస్తున్న మేకపాటి కుటుంబసభ్యులు



చేజర్ల : చిత్తలూరు ఎస్సీ కాలనీలో..



చేజర్ల ఎస్సీ కాలనీలో..

ఆత్మకూరురూరల్ : అన్నివర్గాల ప్రజలకు పథకాలు అందించిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఆత్మకూరు మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర కోరారు. మండలంలోని కరటంపాడు పంచాయతీ పరిధిలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు రఫీ, ఉస్మాన్‌బాషా, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికే పథకాలు

ఆత్మకూరురూరల్ : పేద ప్రజల ఆర్థికాభివృద్ధికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని న్యాయవాది నందా ఓబులేసు అన్నారు. మండలంలోని నల్లపరెడ్డిపల్లి ఎస్సీకాలనీలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా ప్రచార కార్యదర్శి యర్రగుంట్ల పెంచలయ్య, స్థానిక నాయకులు నిజమాల నరసింహులు, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంద్రా కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, నోసిన శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, చప్పిడి కుమార్, దమ్ము రవి, వెంకటరమణ, సంకే హజరత్తయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తలూరు ఎస్సీకాలనీలో..

చేజర్ల : మండలంలోని చిత్తలూరు ఎస్సీకాలనీలో వైఎస్సార్‌సీపీ నేతలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాసులు, కూరపాటి భక్తవత్సలు, తెల్లబాటి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

చేజర్ల : పేదలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శి కాకుమూరు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కోటితీర్థం, ఎస్ కండ్రిక గ్రామాల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు యేనేపల్లి సుజాత, సువార్త, శేఖర్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిరంజీవిరెడ్డి, నాగేశ్వరరావు, కిశోర్, మధుసూదన్ పాల్గొన్నారు.

తూర్పుఖమ్మంపాడు ఎస్సీ కాలనీలో..

చేజర్ల : మండలంలోని తూర్పుఖమ్మంపాడు ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నేతలు సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, న్యాయవాది నందా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల అరుంధతీయవాడలో..

చేజర్ల : మండల కేంద్రమైన చేజర్ల అరుంధతీయవాడలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మాలకొండారెడ్డి, వి.దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పుల్లయ్యయాదవ్, శివప్రసాద్‌రెడ్డి, ఎస్సీసెల్ నేత వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ గణేష్‌పోలయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో..

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నేతలు సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో 22వ వార్డు పేరారెడ్డిపల్లి, బీసీకాలనీ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు. 20వ వార్డు క్రిస్టియన్‌పేట ఎరుకలసానినగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు నందవరం ప్రసాద్, ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. 11వ వార్డులో కౌన్సిలర్ సంధ్యా, మహిళా నేత దొరసానమ్మ, మైనార్టీ నాయకులు యస్దాన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 14వ వార్డు పరిధిలో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య ఆధ్వర్యంలో యాదవ వీధి, హిల్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో తోడేటి మణి, పాల్గొన్నారు.

అగ్రహారం గ్రామంలో..

సోమశిల : మండలంలోని అగ్రహారం గ్రామంలో మండల జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు ధనిరెడ్డి నారాయణరెడ్డి, ధనిరెడ్డి రామానుజలరెడ్డి, అక్కలరెడ్డి శ్వేత, పాళెం మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• మండల కేంద్రంలోని వెంగంనాయుడుపల్లి, కచిరిదేవరాయపల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయ వెంట వైఎస్సార్‌సీపీ నేతలు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, చంద్రా ప్రసాద్‌నాయుడు, రాము, పోతల నరసింహులు, వెంకటేశ్వర్లు, పి.రామచంద్రయ్య, చిలకా కృష్ణారెడ్డి, నారసింహారెడ్డి, కాకూరు నారసింహారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సద్దా రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు 22వ వార్డులో..

సోమశిలలో..

సోమశిల : అనంతసాగరం మండలం సోమశిలలో మేకపాటి కుటుంబ సభ్యులతో స్థానిక నాయకులు కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఊరిబిండి ప్రశాంతమ్మ, బత్రెడ్డి పోలిరెడ్డి, సిద్దన పెంచలరెడ్డి, చింతమరెడ్డి రామిరెడ్డి, రమణారెడ్డి, వెంకటరమణ, కాలేషా, వెంకటయ్య పాల్గొన్నారు.



ఆత్మకూరురూరల్ : నల్లపరెడ్డిపల్లి ఎస్సీకాలనీలో..



సోమశిల : వెంగంనాయుడుపల్లిలో..



చేజర్ల : ఎస్సీకండ్రికలో..



ఆత్మకూరు 11వ వార్డులో..



ఆత్మకూరు 14వ వార్డులో..